విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29,అక్టోబర్ 2023

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-డోన్: మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి అర్. సుగుణమ్మ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభలు నవంబర్ 17,18, 19 తేదీలలో జరిగే నంద్యాల జిల్లాలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డోను శ్రీ చైతన్య స్కూలు పాఠశాలలో కర పత్రాలు ఇచ్చి విషయం తెలియజేశారు. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి.సుంకయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బస్, సీపీఐ పట్టణ కార్య దర్శి నారాయణ,మహిళా సమాఖ్య మండల కార్యదర్శి లక్ష్మీ దేవిలు,ఏ ఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రతాప్ పిలుపునిచ్చారు.

ఎంపీ గోరంట్ల మాధవ్ దిష్టిబొమ్మను దహనం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: గోరంట్ల మాధవ్ పై పార్లమెంట్ స్పీకర్ చర్యలు తీసుకోవాలని టిడిపి రాయల సీమ యువ నాయకులు, అధికార ప్రతినిధి మోమిన్ ముస్త ఫా అన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే చంద్రబాబు చస్తాడని అనుచిత వ్యాఖ్యలు చేసిన గోరంట్ల మాధవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఎంపీ గోరంట్ల మాధవ్ కు విలువలు విశ్వసనీయత లేదని, ఆయన ఒక కామపిశాచి అని తెలి పారు. గతంలో ఒక మహిళను వేధిస్తూ ఏ విధంగా కామ క్రీడలు చేశాడో దేశమంతా చూశారని అతను ఎంపీగా అనర్హుడు అన్నారు.ఒక ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి చస్తాడు అని చెప్పడం రాబోయే ఓటమి నుండి ప్రజలను డైవర్ట్ చేయాలనే ఉద్దేశం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ,ప్రజల వెంట ఉంటుందని ప్రజల కోసం పోరాడుతుంద ని మీలాగా ప్రతిపక్షంలో రాగానే గుండె పగిలి చచ్చే డి ఎన్ఏ చంద్ర బాబు కాదన్నా రు. 2024 లో చంద్రబాబు వస్తే మీ జగన్ రెడ్డి కూడా చ స్తాడని ప్రశ్నిం చారు. అధికా రాన్ని అడ్డం పెట్టుకొని ఇన్ని అరాచకాలు చేస్తున్న ఎంపీల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ స్పీకర్ జోక్యం చేసుకొని ఇటువంటి ఎంపీలను వెంటనే అనర్హత వేటు వేసి దేశ ప్రతిష్టను కాపాడాలి అన్నారు.

నంద్యాలలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయం

విశాలాంధ్ర - నంద్యాల : విశాలాంధ్ర సంచార పుస్తకాలయం నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ లోని శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద కలదు. ఈ పుస్తకాలయంలో పిల్లలకు కథల పుస్తకాలు, స్పోకెన్ ఇంగ్లీష్, యండమూరి వీరేంద్రనాథ్ నవలలు, సైకాలజీ పుస్తకాలు, రామాయణం, భాగవతం, భారతం, భగవద్గీత వంటి ఇతిహాసాలు, పురాణాలు, మహాప్రస్థానం, శ్రీ శ్రీ రచనలు, ఇంగ్లీష్ లిటరేచర్ పుస్తకాలు, ఆయుర్వేద గ్రంధాలు అన్ని వర్గాల వారికి ఉపయోగపడే పుస్తకాలు ఇందులో కలవు. కావున పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సి. ప్రవీణ్ కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 99859 54491 ను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలుసద్వినియోగం చేసు కోవాలని ఎంపీ పోచా, ఎ మ్మెల్సీ ఇషాక్ లు కోరారు. శనివారం 4వ వార్డు పార్క్ రోడ్డు సచివాలయ పరిధిలో ఆత్మకూరు బస్టాండ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.4వ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 170 మంది కంటి పరీక్షలను, 32 మంది గుండెకు సంబంధించిన పరీక్షలను చేయించుకొని నాణ్యమైన చికిత్సను, మందులను ఉచితంగా పొందారు.

క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర- బనగానపల్లె: యాగంటిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పలుక్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు శనివారం ప్రధానోపాధ్యాయురాలు ఎం పద్మా వతి తెలిపారు. వివరాల మేరకు హాకీ అండర్ -17 విభాగంలో పదవ తరగతి విద్యార్థినులు నంది ని, తేజశ్రీ,అండర్ -14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని దొనపాటి హర్షిత, బేస్బాల్ అండర్ -14 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని శృతి కీర్తన, సాఫ్ట్ బాల్ అండర్ -14 విభాగంలో శివ, తేజశ్రీ, కబడ్డీ అండర్ -14 విభాగంలో 9వ తరగతికి చెందిన రాజేశ్వరిలు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

అహోబిలేసుడికి విలువైన పసిడి వస్తువుల అందజేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం స్వయంభు నరసింహ స్వామికి స్థానిక ఎమ్మెల్యే గంగుల నాని చేతుల మీదుగా అందజేశారు. గంగుల కుటుంబానికి ఆప్తులు, స న్నిహితులు అయిన బెంగుళూరు వాస్తవ్యులు దిలీప్ కుమార్,రాజ్ కుమార్ లక్ష్మి నరసింహ స్వామి వారికి 70 లక్షల విలువ గల బంగారు పూత (గోల్డ్ ప్లేటెడ్) పూసిన కవచ కుండలాలు,కిరీటాన్ని స్వామి వారికి సమర్పించడం జరిగింది. అనంతరం ఆయన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట పట్టణ వైకాపా కన్వీనర్ గోపవరం నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ ఉన్నారు.

పవిత్రోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో జరిగిన పవిత్రోత్సవాల్లో నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు), కెడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల: ఇండి య న్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సౌజన్యం తో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రారంభిం చారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల వారి సౌజన్యంతో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చెయ్యండి, ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం కాపాడండి అని ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లలో, ఏఆర్ విభాగంలోవిధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు మొత్తం 220 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ స్వయంగా అభినందించి పళ్ళు, ఫ్రూట్ జ్యూస్ ను అందజేశారు. వారు చేసిన సమాజసేవకు గుర్తుగా సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రాముడు,ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పి రంగముని, సిఐ దస్తగిరి, నరసింహులు, ప్రభాకర రెడ్డి, ఎస్ఐలు, రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భాగ్యవేణి, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం మూసివేత

పాణ్యం-విశాలాంధ్ర:మండల పరిధి లోని ఎస్.కొత్తూరు లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాహు గ్రస్తా పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయడం జరిగిందని ఆలయ ఈవో రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పాక్షిక చంద్రగ్రహణం వీడిన తర్వాత ఆది వారం ఉదయం ఆలయ శుద్ధి సం ప్రోక్షణ చేసిన అనంతరం స్వామి వారికి అభిషేకములు, అర్చనలు,పలు విశేష పూజలు నిర్వహించి భక్తులకు యధావిధిగా 8నుంచి దర్శనాలు కొనసాగుతాయని అన్నారు.

నేడే టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర -బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరగనుందని, విజయ వంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బీసీ మాట్లాడుతూ ఉద యం 9 గంటలకు స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లస్టర్, భూతు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబ సాధికారిక సారథులు, నాయ కులు, కార్యకర్తలు,పార్టీకుటుంబ సభ్యులు, ప్రతిఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని బీసీ పిలుపు నిచ్చారు.

రక్తహీనత లేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రక్తహీనత లేని సమాజ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని తేజస్విని అన్నారు. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు సెక్టార్ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా బాల్య వివా హాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు అలాగే గర్భిణీ, బాలింతలకు ఇవ్వవలసిన పౌష్టికాహార వివ రాలు, పిల్లల్లో పౌష్టికాహార లోపం నివారించేం దుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, పౌష్టికాహారం న్యూట్రీషియన్ పై అంగన్వాడీ కార్యకర్తలకు అవ గాహన కల్పించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడు తూ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న కార్యక్ర మాలు స్టాల్స్ రూపంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బరువు తక్కువగా ఉన్నటువం టి చిన్నారులు తీ సుకోవాల్సిన ఆ హార పదార్థాలు అలాగే రక్త హీ నత కలిగిన గ ర్భిణీలు కానీ బా లింతలు ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకో వాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అంగన్వాడి స్టాల్స్ అలాగే రంగురంగుల చార్ట్‌ల రూపంలో ప్రదర్శిస్తున్నామన్నారు. రక్తహీన త కలిగిన గర్భిణీ,బాలింతలకు అవసరమైన పౌష్టి కాహారం తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామన్నారు. అలాగే బాల్య వివాహాలను అరికట్టి బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 18 ఏళ్ల లోపు జరిగే బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నా రు. బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వయసుకు తగిన ఎత్తు బరువు లేని పిల్లలను గుర్తించి పోషకాహార లోపాన్ని నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసు కుంటున్నామన్నారు. గర్భిణీ మహిళల్లో రక్తహీనత లను తగ్గించి మాతృ మరణాలను అరికట్టాలనె ఉద్దే శంతో అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులు, మహిళల ఆరోగ్యం, ప్రసవాలు, వ్యక్తిగత పరిశుభ్ర త అంశాలపై అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు బాలింతలుప్రత్యేక శ్రద్ధ తీసు కొనేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సూపర్వై జర్లు పార్వతి, దీప్తి తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర -చాగలమర్రి : సంక్షే మ పథకాల అమలులో మన రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిం దని ఎమ్మెల్యే గంగుల బిజేం ద్రారెడ్డి పేర్కొన్నారు. జ్ఞానా పురం,శెట్టివీడు గ్రామాల్లో గడవగడప కు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గంగుల కు సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీపీ వీర భద్రుడు, జడ్‌పీటీసి లక్ష్మిదేవి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయ కురాలు రాధికలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసు కున్నారు.సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఎంపీడీవో మహబూబ్ దౌలా,డిటి వి జయ్ కుమార్,ఎంఈఓ అనురాధ, ఏ ఈలు షాజహాను, షవివుల్లా, కొండా రెడ్డి, ఏఓ రంగనేతాజి,ఈఓఆర్‌డి సుద ర్శన్ అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర -మిడుతూరు : రాష్ట్రం లోనే ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం ఆరోగ్య పరిరక్షణే ము ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యే యమని పీరు సాహె బ్ పేట సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. శనివారం నాగలూటీలో జగనన్న ఆరోగ్య సు రక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచు టి. ఉషారాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ,ఎంపీపీ, జెడ్పీటీసీ పలువురు ప్రజాప్రతినిధులు మాట్లా డుతూ గతంలో ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లేవారని, అ యితే ప్రస్తుతం ప్రజల ఇంటి వద్దకే ఉచితంగా కార్పొరేట్ వైద్యం అం దించడం జరుగుతుందన్నారు తెలి పారు.కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : జగనన్న వైసీపీ ప్రభుత్వం లో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని నందికొట్కూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జై కిసాన్ పార్క్ నందు జే సి ఎస్ కన్వీనర్ అబూబకర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావా లంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, నియో జకవర్గ జేసిఎస్ కన్వీనర్ రవియాదవ్‌లు హాజ రయ్యారు. ముందుగా ఐపిఏసి టీం వారు ఆంధ్ర ప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే అంశం పై సచివాలయ కన్వీనర్లుకు, వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన సంక్షేమ అభివృద్ధిని వారికి వివరించి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ను మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ఏపీ షావ్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేద్దామన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ జగనే రావాలనే నినాదంతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు ఓంకార్ రెడ్డి, జబ్బార్, చింత విజి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఉస్మాన్ బిగ్, పబ్బతి రవి, సులోచనమ్మ, శాతన కోట సర్పంచు జనార్దన్ గౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆశన్న, కౌన్సి లర్లు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తే అక్రమ కేసులా-భూమా

విశాలాంధ్ర- రుద్రవరం : ప్రజలకు అభివృద్ధి చేస్తే అ క్రమ కేసులా ఆళ్లగడ్డ చరిత్ర లో ఎన్నడు లేని విధంగా ఇప్పుడున్న ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూమా కిషోర్ రెడ్డి అన్నారు. రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో భూమా కిషోర్ రెడ్డి పై కేసు నమోదు కావడంతో శనివారం ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజ రయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ రుద్రవరం మండలం లోని మంద లూరు మహిళా సర్పంచ్‌తో తనపై అక్రమకేసు పెట్టించడంతో కేసుకు సం బంధించి మాట్లాడేందుకు పోలీసు స్టేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. ఆ గ్రామంలో చర్చి ఆవరణంలో తమకు వాటర్‌ట్యాంకు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని కమిటీ సభ్యులు కోరడంతో తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. తాను వారికి సొంత ఖర్చుతో ట్యాంక్ ఏర్పాటు చేయడంతో ఆ ట్యాంక్ పై దాత భూమాకిషోర్‌రెడ్డి అని రాయిం చుకున్నారని అలా రాయించుకోవడమే అది తప్పుగా భావించి మేము చర్చికి చందా ఇస్తే అది పాపమా దానికి ఎమ్మెల్యే నాకు కేసు గిఫ్టుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : నియోజకవర్గంలోని ప్రతి బూత్ ఇం చార్జీ, యూనిట్ ఇంచార్జీ, క్లస్టర్ ఇంచార్జీలు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి అన్నారు. శనివారం ఓంనగర్‌లో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తిక్కారెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ప్రజలకు రానున్న రోజుల్లో టీడీపీ అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వర్షాలు, కరెంటు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ఆదుకోవాలని ఆలోచన కూడా లేదని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, దౌర్జన్యాలు చేయడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. 2024ఎన్నికల్లో మంత్రాలయంలో టీడీపీ ఎమ్మెల్యేగా 20 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మహర్షి వాల్మీకి జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర- నెట్‌వర్క్ :మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని వాల్మీకి నాయకులు అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. జాతీయ వాల్మీకి ఐక్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయర్ బాబు ఆధ్వర్యంలో శనివారం పాణ్యం బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ మహర్షి వాల్మీకి రామాలయంలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో విజయకుమార్ మురారి రాజు,ఎల్లా కిట్టు తదితరులు పాల్గొన్నారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీలలిత సుందరేశ్వర దేవాలయంలో మాజీ ఎంపీపీ రామాంజనేయులు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ సీతారామాంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి వేడుకలు ఘనంగా చేపట్టారు.నందికొట్కూరులోని వాల్మీకి నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ శేఖర్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి , కమీషనర్ పి. కిషోర్ , తహసీల్దార్ రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.
తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాల్మీకులకు వారీ ఎదుగుదలకు ప్రభుత్వం నుంచి మంచి ప్రాధాన్యత ఉందని టిడిపి బీసీ రాష్ట్ర సాధికార కమిటీ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్, ధర్మవరం గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా దాదాపు 100 మంది వాల్మీకులకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు.డోన్‌వాల్మీకి మహర్షి వ్యక్తి కాదు మహా శక్తి అని హైందవ జాతికి నైతిక విలువలు సత్ప్రవర్తన దిశ నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కర్నూల్ ప్రభుత్వ వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ మాధవ్ కృష్ణ పి ఆర్ ఏ ఈ నారాయణ, అన్నారు. వాల్మీకి కులస్తుల రామాయణ సృష్టికర్త వాల్మీకి చిత్రపటానికి కోవెలకుంట్లలో ప్రెసిడెంట్ పుట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వ హించారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ డిపో ఒకటి, పందిపాడులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. కల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు రామాంజనేయులు వేడుకలు చేపట్టారు.

లాభాపేక్ష లేకుండా ఎలక్ట్రిక్ పరికరాలు అందించాలి

విశాలాంధ్ర -బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన బనగానపల్లి పట్టణానికి చెందిన సంజీవరెడ్డి అహ్వానం మేరకు నూతన భగవాన్ ఎలక్ట్రికల్ , శాని టరీ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా బీసీరాజారెడ్డి మాట్లాడుతూ నంద్యా ల, కర్నూలు పట్టణాల్లో ఉన్నట్టు నూతన హంగులతో ఎలక్ట్రిక్ షాప్ ఏర్పా టు చేశారని సంజీరెడ్డిని అభినందిస్తూ లాభపక్ష లేకుండా తక్కువ ధరతో నాణ్యతతో కూడిన ఎలక్ట్రిక్ వస్తువులు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగ్య చైర్మన్ టంగుటూరి శీనయ్య పాల్గొన్నారు.

పక్కాగా కుటుంబ ఆరోగ్య సర్వే

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమంపై పగడ్బందీగా సర్వే నిర్వ హిస్తున్నట్లు టీం లీడర్ తా రకచారి పేర్కొన్నారు. శని వారం మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో వైద్యాధి కారి రమేష్ చంద్ర బాలాజీ ఆధ్వర్యంలో సర్వే బృందం ఆరోగ్యశ్రీ, జన సురక్ష యోజన, ఆరోగ్య ఆసరా, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, శిశు సంక్షేమ పథకాలపై సర్వే చేపట్టారు. గ్రామంలో 350 కుటుంబాలను సర్వేలో ఎంపిక చేసుకొని మొదట 22 కుటుంబాల్లో పైన తెలిపిన పథకాలు ఏ మేరకు వర్తించాయన్న అంశాలపై కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించడం జరుగుతుంద న్నారు. నవంబర్ 30వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో సర్వే సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పసుపలలో ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర -బనగానపల్లె: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వారం లాంటిదని ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణ గ్రామ సర్పంచ్ మోహన్ బాబు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పసువల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ శివ శంకరుడు ఆధ్వర్యంలో ఇతర వైద్య సిబ్బంది హాజరై ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సోహెల్ బాబు, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ నల్లగట్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ ఎస్వి సుబ్బమ్మ,లిఖిత, డాక్టర్ శివ శంకర్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పిఎంజె జ్యువెల్స్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల :దక్షిణ భారత దేశమంతా ఎంతగానో ఇష్టపడే ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ శనివారం నంద్యాలలో తమ నూతన స్టోర్‌ను ప్రారంభించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సి ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసాలు పాల్గొన్నారు. అక్టోబరు 28 నుండి 31వరకు ప్రత్యేకంగా రూపొందించిన విస్తృత శ్రేణి వివాహ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఎంపి పోచా మాట్లాడుతూ నంద్యాలలో పిఎంజి జ్యూవెల్స్ తమ సేవలు ప్రారంభించడం ఈ ప్రాంతానికి పెరుగు తున్న ప్రాముఖ్యతకు నిదర్శనమన్నారు. పీఎంజే జ్యువెల్స్ షోరూమ్ ప్రారం భం ఒక మైలురాయి అని ఎమ్మెల్సి ఇషాక్ బాషా పేర్కొన్నారు. నంద్యాల నలుమూలల ఉన్న ఆభరణాల ప్రియులు షోరూంను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, పిఎంజె సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణకు కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర- హొలగుంద: హొలగుందలో వర్షాలు లేక ఉపాధి దొరకక ప్రజలు శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాకు వలస వెళ్లారు పిల్ల పాపలతో తట్టబుట్టతో లారీలో వలసకు ప్రయాణం అయ్యారు లక్ష్మన్న కుంటి హనుమయ్య రాఘవేంద్ర రమంజనిహుస్సేనమ్మ మాలమ్మ తాయమ్మతోపాటు భారీ సంఖ్యలో కూలీలు వలస వెళ్లారు ఈ సందర్భంగకూలీలుమాట్లాడుతూ వర్షాలు లేక ఉపాధి దొరకక కుటుంబాన్ని పోషించాలన్న కష్టంగా మారిందని అందుకోసం సంగారెడ్డి జిల్లాలో పత్తిపని కోసం పిల్ల పాపలతో తట్టబుట్టినెత్తికెత్తుకొని వలస వెళుతున్నామని అన్నారు ఉపాధి కోసం పని దొరికితే భార్య పిల్లలతో సుఖంగా ఉండేవారని పని దొరకకపోతే ఏమి చేయాలని అధికారులను ప్రశ్నించారు దసరా పండుగ కోసం ఆగామని పండుగ అయిన తర్వాత వలస వెళుతున్నామని కూలీలు పేర్కొన్నారు కూలీలు వలస వెళ్లడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు పంటలు ఆశించిన స్థాయిలో ఉంటే కూలీలకు ప్రజలకు పని దొరికేదని కుటుంబానికి ఉపాధి కలిగేదని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి మారప్ప సహకార దర్శి రంగన్న విజ్ఞప్తి చేశారు కరువు మండలంగా ప్రకటించి వ్యవసాయ రుణాలను మాఫీ చేసి వ్యవసాయ రుణాలను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు.

తన పదవికి న్యాయం చేస్తా



పాణ్యం-విశాలాంధ్ర: జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్గా ఉత్తర్వులు ఇచ్చిన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలా ని సామాన్‌లను మర్యాద పూర్వకంగా శనివారం కొం పటి నాగేంద్రరావు కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ కమిటీ మెం బర్ నాగేంద్రరావు మాట్లాడు తూ నాకు అప్పగించిన పదవిని ఎలాంటి అవినీతికి తావు లేకుండా బాధ్యతా యుతంగా నిర్వహిస్తానని అన్నారు. ప్రధానంగా ఎన్నికల పట్ల తోడ్పాటు అందించిన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి వినియోగదారుల పరిరక్షణ మండలికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, నంద్యాల బెస్త సంఘం అధ్యక్షులు పుట్టా శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ను ఉపసంహరణ, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్, సాయి, రమణ, ఏఐఎస్ఏ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దయ్యలు పిలుపు నిచ్చారు. శనివారం కల్లూరులోని సూర్యనారాయణ భవన్ సీపీఎం కార్యాలయంలో విద్యార్థి సంఘాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ నిరసిస్తూ జరుగుతున్న పోరాటం వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడం, రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా రౌండ్‌టేబుల్, పత్రిక సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. బంద్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి.. సహకరించాలని కోరారు.

8న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆస్పరి : కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును చేపడుతున్నట్లు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శిలు ఈశ్వర్, రవి, రమేష్, శివల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి వత్తాసుగా పని చేస్తూ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను తాకట్టు పెడుతున్నట్లు ఆరోపించారు. విశాఖఉక్కు కర్మాగారం లాభాల్లో నడుస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. విభజన హామీలు తక్షణమే నెరవేర్చి కడపలోఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, విద్యార్థి యువజన సంఘాల నాయకులు నవీన్, రామకృష్ణ, ప్రకాష్, తాయప్ప, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికేర : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ విద్యార్థులు నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రవి కుమార్ ఏఐఎస్ఎఫ్ శ్రీకాంత్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మహ్మద్ రఫీ. వంశీ. అధ్యక్షుడు అరుణ్, వంశీ, సుందర్‌పాల్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం

నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్ నాంది - మాజీ ఎంపీ టీజీ

విశాలాంధ్ర-కర్నూలుసిటీ: ప్రపంచవ్యాప్తంగా విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్ నాంది పలుకుతోందని మాజీ రాజ్య సభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ చెప్పారు. శనివారం కృష్ణానగర్‌లోని సర్వేపల్లి విద్యా నిలయం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీట్ సమావేశంలో టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ టీజీ భరత్, నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు నిశ్చల్ నారాయణం,సర్వేపల్లి విద్యానిలయం సంస్థల వ్యవస్థాపకులు పి. శేషన్న, పారిశ్రామికవేత్త నారాయణం నాగేశ్వరరావు,నిశ్చల్ వద్మావతి,సర్వేపల్లి విద్యా నిలయం కరస్పాండెంట్ పిదీపక్, ప్రధానోపాధ్యాయురాలు కేపీఅరుణశ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ నిశ్చల్ నారాయణం అతి పిన్న వయసులో డబుల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తో పాటు నేషనల్ జియోగ్రాఫిక్ ఛానల్ ద్వారా ప్రపంచంలోని సెవెన్ బ్రిలియంట్ బ్రెయిన్‌లలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. భారతదేశం ఇప్పటి వరకు ఉత్పత్తి చేసిన అతి పిన్న వయస్కుడైన చార్టర్డ్ అకౌంటెంట్‌గా, టీనేజ్ ప్రారంభంలో గ్రాడ్యుయేషన్ మరియు డబుల్ పోస్ట్-గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడుగా కూడా ఘనత సాధించారని కొనియాడారు. తొమ్మిదేళ్ల వయసులోనేగణిత అష్టావధానం సాధించిన పండిత బాల ప్రతిభావంతుడన్నారు. నిశ్చల్ తన అభ్యాస పద్ధతిని విద్యార్థులతో పంచుకోవాలని మరియు వారి సామర్థ్యాన్ని సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలనివిద్యాసంస్థలలో భాగస్వాములు అయ్యారన్నారు.సర్వేపల్లి విద్యా నిలయం సంస్థలు నిశ్చల్ యొక్క స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ రూపాన్ని సంతరించుకున్నాయన్నారు. విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.ప్రతిభావంతుడన్నారు. నిశ్చల్ నారాయణం మాట్లాడుతూ ప్రయోగశాలను తరగతి గదిలోకి తీసుకురావాలనే వినూత్న ఆలోచనతో మ్యాథ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ,బయాలజీకి సంబంధించిన మొట్టమొదటి పోర్టబుల్, మైక్రో-స్కేల్ లేబొరేటరీలను రూపొందించినట్లు వెల్లడించారు.అనంతరం సర్వేపల్లి విద్యా నిలయం పాఠశాలలో నిక్సెల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్ విద్యాసంస్థగా మార్చుతూ చేసుకున్న ఒప్పందాలపై ఒకరికొకరు సంతకాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం

యువతకు ఉపాధి కల్పించాలంటే కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతోనే సాధ్యమన్న నేతలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేంత వరకు ఉద్యం కొనసాగిస్తామని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపకపోతే కేంద్రానికి బుద్ధిచెపుతామని విద్యార్థి యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు. శనివారం ఎస్టీయూ భవన్‌లో వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శి జి.పుల్లయ్య పాల్గొన్నారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ జిల్లాల యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించాలంటే కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారానే సాధ్యమవుతుందని, రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది సంవత్సరాలు గడుస్తా ఉన్న రాయలసీమ జిల్లాల్లో కనీసం 5 వేల మందికి ఉపాధి చూపే ఏఒక్క పరిశ్రమ కూడా లేకపోవడం ప్రజ ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు యువత సొంతకాళ్లపై నిలబడే ఉద్యోగ అవకాశాలు పొందాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేయడమే పరిష్కారమన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రాయలసీమ విద్యార్థులు, యువకులు ప్రజలు కలసికట్టుగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు రామకృష్ణారెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు ఆనంద్ బాబు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నగర కార్యదర్శి వెంకటస్వామి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, బీసీసంఘం నాయకులు శేషఫణి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసగౌడ్‌లు మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుండి దేశప్రజల శ్రమతో కృషితో సాధించుకొని లాభాల బాటలు నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానికి అప్పనంగా కట్టబెడుతూ దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం చాలా దుర్మార్గమన్నారు. 8న జరుగు విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములుగౌడ్, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రఫీ, సీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు వీరేశు, బీసీ విద్యార్థి సంఘం భరత్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, షాబీర్‌భాష, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లానాయకులు చిన్న రామాంజనేయులు, వ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బతుకన్న, పీడీఎస్ఓ జిల్లా కార్య దర్శి తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్ కుమార్, రంగస్వామి, మునిస్వామి, పీడీ ఎస్‌యూ జిల్లా నాయకులు రమణ, ఏఐవైఎఫ్ జిల్లానాయకులు బిసన్న, బాబయ్యలు పాల్గొన్నారు.

నేడు ఏపీ రైతు సంఘం మహాసభలు

విశాలాంధ్ర- పత్తికొండ: ఏపీ రైతు సంఘం నియోజకవర్గం మహాసభలు ఆదివారం తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్‌లో నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్దఈరన్నలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన పంటలన్నీ ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్ఎస్ పెండేకల్ లో జరిగే రైతు సంఘం మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి జగన్నాథంలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమవుతామని వారు తెలిపారు.

కరువు నుండి పేదలను రైతులను కాపాడాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా అతివృష్టి కారణంగా ఈఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయల సీమతో పాటు ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయని' డౌన్ టు ఎర్త్" సంస్థ విశ్లేషణ ప్రకారం ఏపీలో కోస్తా తీరం వెంబడి ఉన్న జిల్లాల్లో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పంపన్నగోడ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏపీఓకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు నుండి పేదలను, వ్యవసాయ కూలీలను, రైతులను విముక్తి చేయడానికి ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయన్నారు.ఉపాధి చూపి ఆకలి తీర్చి,వలసల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.తీవ్రమైన కరువు పరిస్థితులు తాండవిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కించడం దారుణమన్నారు.ఇప్పటికైనా జిల్లాను కరువు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు అన్ని గ్రామ సచివాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సీపీఐభాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి చిన్నన్న, సహాయ కార్యదర్శి రాజీవ్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, తదితరులు పాల్గొన్నారు.

అనుకూల సమయంలో బస్సులు నడపాలి

విశాలాంధ్ర- పత్తికొండ: ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు సర్వీసులను విద్యార్థులకు అనుకూలంగా నడపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్ లు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఇన్చార్జి అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని, ఎమ్మిగనూరు, బస్సు సర్వీసులు బైపాస్ మార్గం గుండా రావడం వలన వివిధ పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బైపాస్ మార్గం నుండి కాకుండా గతంలో మాదిరిగా పట్టణంలో నుండే సర్వీసులను తిప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, రమేష్, నాయకులు భాష, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకి వరం

విశాలాంధ్ర -దేవనకొండ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకి వరం లాంటిదని వైసీపీ రాష్ట్ర అబ్జర్వర్ జెసిఎస్ కో-ఆర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని తెర్నెకల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ పాఠశాలలో నిర్వహించారు. వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు చేస్తున్న ఆరగ్య పరీక్షలను,అందుబాటులో ఉన్న మందులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు ఎలాంటి పౌష్టికాహారం ఎన్ని విధాలుగా అందిస్తున్నారో అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసు కున్నారు. సర్పంచ్ అరుణ్ కుమార్, వీరన్న,ఎంపీటీసీ శ్రీను, ఈరన్న, రాఘవేంద్ర, పి ఎస్ రాముడు, సునీత, వీఆర్వో మునీర్ బాషా వెంక, వైద్యులు అతవుల్లా, కళ్యాణ్, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాల న్నదే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. శనివారం సచివాలయం-6 పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం, మందులు అందించడం జరుగుతుందని, అలాగే కోలుకునేంతవరకు ఆర్థిక సహాయం కూడా అందజేస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, ఎంపీడీవో కవిత, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి

విశాలాంధ్ర -దేవనకొండ : విద్యా ర్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని మండల విద్యాధికారి తిమ్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుండ్లకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు ఆటల్లో మెరుగైన ప్రదర్శనతో మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపుపత్రం భవిష్యత్‌లో ఉపయోగ పడుతుందన్నారు. చదువులో కూడా విద్యార్థులు రాణించి పాఠశాలకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. హెచ్ఎం నాగరాజు రావు, ఉచిరప్ప, గ్రామస్తులు, పాల్గొన్నారు.

ఫ్లిప్ కార్ట్ తో అద్భుత ప్రయోజనాలు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: దీపావళిని షాపోత్సవ్ ఫ్లిప్‌కార్ట్ తో జరుపుకొని అద్భుత ప్రయోజనాలు పొందాలని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ ఉత్సవం ఈనెల 25,నవంబర్ 12,20,23న జరుగుతుందన్నారు. మొత్తం 26 స్టోర్‌లు, ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్ యాప్ లో అందుబాటులో ఉంటాయని, బ్రాండ్ టాగ్ లైన్ ' బోలో పైదేకి బోలీ' తో ఈ సేల్ కిరాణా సభ్యులతో పాటు ఇతర కేటగిరీలు, ఉత్పత్తులలో అద్భుతమైన డీల్, తగ్గింపుల ను అందిస్తున్నట్లు వెల్లడించా రు. లక్కీ డ్రా ఆఫర్ లో భాగంగా కిరాణా సభ్యులు సరికొత్త మహీంద్రా థార్, చరవాణి (సెల్ ఫోన్లు)లు బంగారం,వెండి నాణే లను గెలుచుకునే అవకాశాన్ని పొందే అవకాశం ఉందన్నారు. పండగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారి ఫ్లాష్ డీల్ లు రూపొందించినట్లు చెప్పారు. అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్ లో భాగంగా పైన తెలిపిన వాటితో పాటుగా ఎవరు ఊహించని విధంగా అద్భుత బహుమతులు గెలుపొందేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. సెల్ లో భాగంగా, సభ్యులు తమ ఆన్ లైన్ ఛానల్లో పండగ ప్రత్యేక డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్ తో పాటు ఆకర్షణీయ మైన తగ్గింపుల ద్వారా ఆయా ప్రయోజనాలు పొందవచ్చని కంపెనీ ప్రతినిధి వెల్లడించారు.

వ్యవసాయరంగ కార్మికుల వలసలు ఆపండి

విశాలాంధ్ర : కోడుమూరు: కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,కరువు నివారణ చర్యలు చేపట్టి, వ్యవసాయ రంగ కార్మికులు వలసలు వెళ్ళకుండా ఆపాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్‌లు కోరారు. వ్యవసాయ రంగంలోని కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి, మెరుగైన వేతనం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్యాలకుర్తి గ్రామ సచివాలయం వద్ద నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ఆధ్వర్యంలో ప్యాలకుర్తి గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేఖర్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉపాధి కూలీలు,రైతులకు ఉపాధి కరువై జిల్లా వ్యాప్తంగా ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతుంటే, పాలక ప్రభుత్వాలకు ఏమాత్రం వారిపై శ్రద్ధ లేదన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లోని కూలీలకు పనులు చూపకుండా,ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. ఉపాధి కూలీలకు ఇల్లు ప్రభుత్వమే నిర్మించి, రైతులను ఆదుకోవాలన్నారు. సీమ జిల్లాల్లో వర్షాలులేక పంటలన్నీ ఎండిపోవడంతో, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు వేసి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీల సమస్యలపై ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల వద్ద మూడు రోజులుగా ఆయా గ్రామాల్లో ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కూలీలు, రైతులను ఆదుకోకపోతే, భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది మురళీధర్‌కు వ్యవసాయ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

బి.మునిస్వామి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి చిన్నరాముడు, వెంగోటి వెంకట రా ముడు, మనోహర్, తిమ్మన్న, రంగన్న, సాలె పెద్దరంగన్న, చిన్న రంగన్న, సురేష్, శీను, నాగరాజులు పాల్గొన్నారు.

వెనుకబాటుతనాన్ని అధిగమిద్దాం- ముక్తకంఠంతో నినదించిన వాల్మీకులు

దేవనకొండలో

క్రిష్ణగిరిలో

చిప్పగిరిలో.. హారతి తీసుకుంటూ..

కర్నూలు జడ్పీలో...

విశాలాంధ్ర - నెట్‌వర్క్ : ఆదికవి మహర్షి వాల్మీకి వారసులంతా విద్యతో వెనుకబాటుతనాన్ని అధిగమించాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, కర్నూలు మేయర్ బి.వై. రామయ్య పిలుపు నిచ్చారు. శనివారం మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో జయంతి ఉత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బి.వై. రామయ్య,ఎంపి సంజీవ్‌కుమార్‌లు హాజరయ్యారు. వాల్మీకుల వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు.

పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వాల్మీకి నేతలు ఉల్లిగయ్య ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు కలసాలను చేతబూని వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని మేళతాలతో గ్రామ పురవీదుల గుండా ఊరేగించారు.

కర్నూలు : రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహెూన్నత వ్యక్తి,మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ జి సృజన పేర్కొన్నారు.శనివారం ఉదయం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు.కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, ఐక్య వాల్మీకి పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్ర ఈశ్వరయ్య, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : కప్పట్రాళ్లలో వాల్మీకి గుడి నందు వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సూచించిన బాటలో వాల్మీకులంతా శాంతియుత మార్గంలో జీవించి పదిమందికి ఆదర్శంగా ఉండాలన్నారు పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

క్రిష్ణగిరి : కోయిలకొండలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సర్పంచ్ లక్ష్మీశ్రీగౌడ్, గ్రామ పెద్దలు తలారి శంకరయ్య, గోవిందరాజులు, మాధవ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ గంగప్ప, కొక్కు నాగన్న ఎంపిటిసి కిష్టయ్య శనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని గ్రామపురివిధుల గుండా వాల్మీకి సోదరులు పెద్దలు ఊరేగింపుతో వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిప్పగిరి: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరి లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి జడ్పీటిసి సభ్యులు విరుపాక్షి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, నారాయణ, మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.

ఆస్పరి : మహర్షి వాల్మీకి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమని సొసైటీ చైర్మన్ గోవర్ధన్, ఎంపీపీ ఉమాదేవి భర్త రామాంజనేయులు కొనియాడారు. శనివారం సొసైటీ కార్యాలయంలో సీఈఓ అశోక్ నాయుడు ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని వాల్మీకీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హెూళగుంద : వాల్మీకి జయంతి పురస్కరించుకొని శనివారం చిత్రపటాన్ని వాల్మీకి సంఘం నాయకులు భారీ ఊరేగింపు నిర్వహించి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. వాల్మీకి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప, దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కర్నూలు జడ్పీ : జడ్పీ కార్యాలయంలోని అధికారులు వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి గురించి ప్రసంగించారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జడ్పీ సీఈఓనాసరరెడ్డి, అశ్విని కుమార్, పరిపాలన అధికారులు మురళి మోహన్ రెడ్డి, సరస్వతమ్మ, బసవ శేఖర్, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు జాబితా ప్రదర్శన..

విశాలాంధ్ర వెల్దుర్తి: మండలంలోని రామళ్ళకోటలో రైతు భరోసా కేంద్రం నందుపంట నమోదు జాబితాపై గ్రామ సభ నిర్వహించినట్లు వ్యవసాయఅధికారి ఆర్.అక్బర్ భాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం2023కు సంబంధించిన మండలంలోని రైతుభరోసా కేంద్రాలలో పంటనమోదు జాబితాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. కావున రైతులురైతుభరోసాకేంద్రాల నందు ఏర్పాటు చేసిన జాబితా నందు వారి పేర్లు ఉన్నాయెలేదో చూసుకోవాలన్నారు. ఏవైనా తప్పులు ఉంటేరైతుభరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి సరి చేసుకోవాలని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

కోర్టు నోటీసు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ విజయవాడ
యఫ్.ఏ. నెం. 398/2023
ఇన్
సిసి 47/2022
(కర్నూల్ జిల్లా కర్నూలు లోని వినియోగదారుల ఫోరమ్)

1. డివిజనల్ మేనేజర్, డివిజనల్ ఆఫీస్, భారతీయ జీవిత భీమా సంస్థ, రివర్ వ్యూ కాలనీ మౌర్య ఇన్ దగ్గర, కర్నూలు. ....అప్పీలుదారు

మరియు

1. షేక్ సుభాన్ బాషా, తండ్రి: షేక్ హుస్సేన్ మియా, వయస్సు 41 సం॥లు ఇంటి నెం:3-59, బుదిదపాడు గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా.
2. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున డివిజనల్ మేనేజర్, సాయి బాపూజి బిల్డింగ్స్, 40/425-ఎ, డి.నెం.1, ఈశ్వర్ నగర్, అరుణోదయ సూపర్ మార్కెట్ దగ్గర, గాంధీనగర్, కర్నూలు-518 001.
3. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున రీజనల్ మేనేజర్ 19, నుంగంబాక్కమ్, హైరోడ్డు, 4వ లైను, చెన్నై-600 034.
4. ముఖ్య కార్యనిర్వహణాధికారి, రాష్ట్ర భీమా, రూరల్ పేదరిక నిర్మూలన సంస్థ, (SERP), 2వ అంతస్తు, యస్‌టిఆర్ పరిపాలన విభాగం, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ-52001.

....ప్రతివాదులు / ఎదురు పార్టీ

ఏ పి ఎస్ సి డి ఆర్ కమీషనర్ వారి ఉత్తర్వుల ప్రకారముగా ఇందుమూలముగా పై అప్పీల్ నందు మొదటి ప్రతివాది అగు షేక్ సుభాన్ బాషా, తండ్రి: షేక్ హుస్సేన్ మియా కు తెలియజేయునది ఏమనగా దీ.20-11-2023వ తేది ఉదయం 10.00 గం॥లకు స్వయముగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల కమీషన్ వారి కోర్టు నందు హాజరు అయ్యి మీపై దాఖలు చేసిన అప్పీల్‌కు సమాధానము దాఖలు చేయవలెను లేని పక్షములో తగదా మీ పరోక్షమున నిర్ణయించబడును.

టి.వి. దశరథ రమేష్
న్యాయవాది
77-128-1/1, రాధానగర్,
పాయకాపురం, విజయవాడ-15
సెల్: 9966096999